**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
**తేది : 11 జూన్, 2022.**

**రేషన్ కార్డుల సంఖ్యను కుదించే కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు ఎత్తుగడలను ఖండించండి**

రేషన్ కార్డుల సంఖ్యను కుదించేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు మార్గదర్శకాలను జారీ చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి తీవ్రంగా ఖండిస్తున్నది. రేషన్ కార్డు లబ్ధిదారులను యధాతథంగా కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఇన్‌కంటాక్స్ చెల్లింపుదారులు కాని వారందరికీ రేషన్ కార్డులు కొనసాగించాలని, కొత్తవారికి కార్డులు ఇవ్వాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

గ్రామీణ ప్రాంతాల్లో నెలకు రు.10,000/-ల పైన, పట్టణ ప్రాంతాల్లో రు.15,000/- పైన ఆదాయం ఉన్న వారిని రేషన్ కార్డుకు అనర్హులుగా పేర్కొంటూ మరికొన్ని నిబంధనలతో కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. చేస్తున్న వృత్తి ఆధారంగా అనర్హులుగా లెక్కగట్టడం సరికాదు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్న వారికి ప్రభుత్వం నుండి చౌక ధరలకు నిత్యావసరాలు అందించడానికి, ప్రభుత్వ పథకాలకు అర్హతగా ఉపయోగించే రేషన్ కార్డును కుదించడం అంటే పేదలకు ఉన్న కొద్దిపాటి సంక్షేమ పథకాలను దూరం చేయడమే.

మోడీ ప్రభుత్వ విధానాలు పూర్తిగా పేద, మధ్యతరగతి ప్రజలను దెబ్బ తీసేవిగా ఉంటున్నాయి. కరోనా ప్రభావంతో ఉపాధి కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న ప్రజల నెత్తిపై ధరలు, పన్నులు పేరుతో రోజుకో భారం వేస్తున్నారు. ఇది చాలదన్నట్లు కొద్దిపాటి ఉపశమనంగా ఉన్న రేషన్ కార్డులను కూడా కుదించడానికి పూనుకోవడం గర్హనీయం.

ధరల భారాన్ని తగ్గించడానికి బియ్యంతోపాటు కేరళ మాదిరిగా నిత్యజీవితావసర సరుకుల్ని చౌక ధరలకు అందించాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి